

# భాగ్యనగరం

**- కారంపూడి వెంకట రామదాస్**

"ముంతాజ్... ఆదివారం హైద్రాబాద్ బోతునాం..." అంటూ భార్య మొహంకేసి రియేక్షన్ కోసం చూసాడు మస్తాన్.

ఆశ్చర్యం, ఆనందం లాంటి భావాలకంటే... భర్త మాటలు నమ్మొచ్చో లేదో అన్న భావమే ఎక్కువగా వ్యక్తమైంది ముంతాజ్ మొహంలో.

భార్య ఫీలింగ్ అర్థం చేసుకున్నాడు మస్తాన్. ఆమెకి తన మాటలపై నమ్మకం కలగలేదని గ్రహించాడు. అందుకు కారణం లేకపోలేదు. పెళ్ళా పిల్లల్ని హైద్రాబాద్ తీసుకెళతాననడం యిది ఏ వందోసారో...! ప్రతిసారి వెళ్దామనడం, ఏదో ఒక ఆటంకం రావడంతో ప్రయాణం వాయిదా వేయడం... దాంతో వారు నిరాశకి గురికావడం పరిపాటైపోయింది.

ఆ షాజహాన్ ముంతాజ్‌కోసం తాజ్ మహల్ అక్కడనే కట్టించాడు గానీ, ఈ మస్తాన్ తన ముంతాజ్ నోరుతెరచి ఎన్నోసార్లు కోరినా కనీసం చార్మినార్ చూపించలేకపోయాడు. భార్యా, బిడ్డల చిరకాల కోరిక యిప్పుడు తప్పక తీర్చవలసిన పరిస్థితొచ్చింది. అందుకు కారణం లేకపోలేదు.

ముంతాజ్ తన కోరిక సాధించేందుకు యింతవరకూ ఎన్ని నిరాహారదీక్షలు చేసినా మస్తాన్ యిదిగో అదిగో అంటూ మాయ మాటల్తో ఆమెని దారికి తెచ్చుకున్నాడు. కానీ, మొన్న పెద్దకొడుకు ఆలీ స్కూల్‌నుండి గులాం ఆలీ రాగంలా ఏడుస్తూ వస్తే, ఏం కొంపలంటుకున్నాయో అని కూపీలాగబోయి, 'బేటా... స్కూల్లో ఎవరైనా కొట్టిండ్రా...?'అన్న మస్తాన్ ప్రశ్నకి తల అడ్డంగా ఊపుతూ 'లేదు... అబ్బా... అదీ... అదీ... మా ఫ్రెండు హైద్రాబాద్కిబోయి చార్మినారూ... లుంబినీ పార్కూ, ఎన్.టి.ఆర్. పార్కూ అన్నీ చూసిండు. నేనూ జూస్తా'అంటూ కారణం చెప్పాడు. అక్కడే వున్న ముంతాజ్ యిది వినడంతో ఆమె హృదయం భగ్గుమంది. హైద్రాబాద్ ప్రయాణ విషయంలో యిక తాడో పేడో తేల్చుకోవాలన్న ఉద్దేశంతో పిల్లాడితో సమానంగా నిరసన వ్యక్తంచేస్తూ 'హైద్రాబాద్ తోల్కొపోతావో లేక నా బిడ్డల్ని దీసుకుని నా భయ్యా కాడికి పోవల్నో దేల్చుకో'మంటూ మూటాముల్లీ సర్దడం మొదలెట్టిన భార్యని వారిస్తూ... 'మరో వారంలో తప్పక పోదం' అని మస్తాన్ వాదా చేసిన మీదట తన ప్రయత్నాన్ని వాయిదావేసింది ముంతాజ్. ఇది జరిగి రెండ్రోజులు గడవకముందే మస్తాన్ హైద్రాబాద్ ప్రయాణ ప్రకటన చేసాడు, విధిలేని పరిస్థితిలో.

మస్తాన్ మనసులోనే బడ్జట్ బేరేజీ వేసుకున్నాడు. ఎంత లేదన్నా ఓ రెండు వేలు వదలక తప్పదు. అంత డబ్బు యిప్పుడెక్కడిది...? అయితే దొరికే మార్గం లేకపోలేదు. కానీ తిరిగి తీర్చగలనా? అన్నదే అతడి అనుమానం.

రాబోయేది రంజాన్, దసరా సీజన్. అందరూ బట్టలు కుట్టించుకుంటారు. గిరాకీ బాగానే వుంటుంది. కాకాపోతే రాత్రీపగలూ తేడాలేకుండా మిషన్ కుడితే సరిపోతుంది. ముంతాజ్ కూడా కుట్టుపనిలో చేదోడు వాదోడుగా వుండడమేకాక ఈమధ్య వర్క్ సారీస్ కుట్టడం నేర్చుకుంది. ఆమె కూడా అంతో యింతో సంపాదిస్తోంది. పైగా తమ సిరిపూర్ కాగజ్‌నగర్‌లో దారాలూ, బటన్స్, ముఖ్యంగా వర్క్ సారీస్‌కి కావలసిన మెటీరియల్ చాలా ఖరీదు... వస్తూ వస్తూ హైద్రాబాద్లో కొనుక్కొస్తే మరో వందో రెండొందల వరకూ ఆదా చెయ్యొచ్చన్న ఆలోచనా రాకపోలేదు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటే చేసే అప్పు తీర్చేయొచ్చన్న ధీమా అతడిలో కలిగింది. ఆ మాటే ముంతాజ్‌తో అంటే ఆమె సంతోషంగా ఒప్పుకుంది. యిక సుల్తాన్ భాయ్‌ని కలవాలనుకున్నాడు.

> **పిల్లలతోపాటూ ముంతాజ్‌క్కూడా మనసులో చాలా ఆనందంగా వుంది. యిన్నాళ్లికి తమ కోరిక నెరవేరబోతోంది. ఆమె ఊహల్లో చార్మినార్ అందంతోపాటూ అక్కడ లభించే రంగురంగుల గాజులూ, పొళ్ళ నెక్లెస్సులూ.. మెహందీలు...**

* * *

"ఆవో మస్తాన్ భాయ్... ఆవో..." అంటూ మస్తాన్ని సాదరంగా ఆహ్వానించాడు సుల్తాన్ భాయ్.

"ఏంది యిట్లా వచ్చావు... ఫాతిమా బేగం కుట్టుకి పిలిసిందా?" అన్నాడు సుల్తాన్ భాయ్ తన భార్యగానీ రమ్మందేమోనని.

"లేదు. జరా పనుండొచ్చా..." మొహమాట పడుతూ అన్నాడు మస్తాన్.

"సెప్పు... ఏంకావల్న...?"

"రెండువేలు ఉద్దర కావల."

సుల్తాన్ ఆశ్చర్యంగా చూసాడు. ఎన్నో సంవత్సరాలుగా అతడి కుటుంబం మొత్తం బట్టలు కుట్టేది మస్తానే. బాగా పరిచయం వుంది. ఎన్నోసార్లు తానే స్వయంగా ఎప్పుడే సహాయం కావాలన్నా మొహమాట పడకుండా అడగమన్నాడు. కానీ యింతవరకూ ఎప్పుడూ అడగలేడు. యిప్పుడిలా సడన్గావచ్చి మస్తాన్ అడిగేసరికి ఆశ్చర్యపోయాడు. వెంటనే తేరుకునీ-

"బేగం... దో హజార్ లేకే ఆనా..." లోపలున్న భార్యనుద్దేశించి కాస్త గట్టిగా అన్నాడు.

"హైద్రాబాద్ చూద్దామని బీవి, బచ్చె జరా పరిషాన్ చేస్తుండ్రు. ఇయాలా రేపూ అంటూ యిన్నాళ్ళూ తప్పించుకున్నా...గాని యిప్పుడు తప్పేట్లే. అందుకే డబ్బుకోసం వచ్చా సుల్తాన్ భాయి..." అడక్కపోయినా డబ్బు ఎందుకోసమో చెప్పేసాడు మస్తాన్.

అప్పుకోసం సుల్తాన్ భాయి దగ్గరకొచ్చే ఎందరో ఎన్నెన్నో అబద్ధాలాడుతుంటారు. కానీ మస్తాన్ నిజాయితీగా డబ్బు ఎందుకోసం తీసుకుంటున్నాడో అడక్కుండానే చెప్పేసరికీ తన డబ్బు ఎక్కడికీ పోదని తెలుసుకున్నాడు.

"అరె... యింతదాకా హైద్రాబాద్ సూడలేదూ...? జల్ది వెల్లుండ్రి."

"భాయి సాబ్... రాబోయేది రంజాన్ సీజన్... జరా మెహనత్ జేస్తే, నాల్గుపైసల్ జమాతైగా, మీకు వాపస్ జేస్తా."

"పైసల్కి ఫికర్ జెయ్యకు..." భార్య తెచ్చిన డబ్బు సుల్తాన్ భాయి, మస్తాన్‌కిచ్చాడు.

"షుక్రియా జీ..."అంటూ డబ్బు తీసుకుని బయటపడ్డాడు మస్తాన్.

* * *

సికింద్రాబాద్‌కి రెండు ఫుల్లూ, రెండు ఆఫ్ టికెట్లు తీసుకుని తెలంగాణా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఎక్కాడు మస్తాన్ భార్యాముగ్గురు పిల్లలతో సహ. పదేళ్ళ ఆలీ, ఐదేళ్ళ గుల్షన్, చేతిలో ఏడాది నిండని మరో మగబిడ్డ వుండటంతో ముంతాజ్ ఎక్కువ లగేజ్ వెంటేసుకో రాక తప్పలేదు. తిండి బయటకొంటే డబ్బు ఎక్కువ ఖర్చవుతుందని పిల్లాడికి పాలగుండతో సహా అన్నీ యింటినుండే తెచ్చుకుంది.

పిల్లలతోపాటూ ముంతాజ్‌క్కూడా మనసులో చాలా ఆనందంగా వుంది. యిన్నాళ్లికి తమ కోరిక నెరవేరబోతోంది. ఆమె ఊహల్లో చార్మినార్ అందంతోపాటూ అక్కడ లభించే రంగురంగుల గాజులూ, పొళ్ళ నెక్లెస్సులూ.. మెహందీలు... రకరకాల డిజైన్ల బుర్ఖాలూ... యిలా చాలాచాలా వస్తువులు మెదుల్తున్నాయి. యిరుగుపొరుగూ వారు చార్మినార్ బజార్ గురించి ఎంతో గొప్పగా ఎప్పుడూ చెప్తుండటం ఆమె మనసులో బలంగా ముద్రపడిపోయింది. ఎంత తొందరగా చూద్దామా అని ఆమె మనసు తహతహలాడుతున్నది. పిల్లలకి ట్రైన్ ఎక్కిన సరదాతోపాటూ... హైద్రాబాద్‌లో అబ్బా చేత ఏం బొమ్మలు కొనిపించుకోవాలా అని ఆలోచనల్తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

యాంత్రికంగా సాగే తన జీవితంలో, ఈ ప్రయాణం ఓ ఆటవిడుపే... కానీ.. తాహతుకి మించి ఆనందాన్ని వెత్తుకుని వెళ్ళడంలో వివేకం ఎంతన్నదే? యిదు మస్తాన్ ఆలోచన.

ఎవరి భావాలతో తనకి పనిలేదన్నట్టు ట్రైన్ కూత పెట్టుకుంటూ భాగ్యనగరంకేసి పరుగులు తీసింది.

దాదాపు గంట ఆలస్యంగా రాత్రి తొమ్మిది ప్రాంతంలో ట్రైన్ సికింద్రాబాద్ చేరుకుంది.

ట్రైన్ దిగిన మస్తాన్ కుటుంబానికి ఏదో తిరునాళ్ళలా జనంతో కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అద్భుతంగా తోచింది. జనాన్ని దాటుకుంటూ మొత్తానికి స్టేషన్‌నుండి బయటపడ్డారు.

విద్యుత్ దీపాల తళుకులతో మహానగరం మహాద్భుతంగా వారికి దర్శనమిచ్చింది. ఓవైపు ఆనందం, మరోవైపు ఆందోళన... ఈ జనారణ్యాన్ని ఛేదించుకుంటూ భాగ్యనగరాన్ని తనివితీరా దర్శించుకునే భాగ్యం తమకి వుందా?

స్టేషన్ ఎదురుగా ఎన్నో హోటళ్లు... వాటి ముంగిటే రోడ్డుపై టిఫిన్ బండ్లవారు వేసే కేకల పోటీలతో పోటెత్తుతున్నాయి. కడుపులో నొప్పి ఆకలిని సూచించడంతో యిహ లాభం లేదనుకుని మస్తాన్ ఓ టిఫిన్ బండికేసి నడిచాడు. పూరీ, యిడ్లీ... తనకీ భార్యాపిల్లలకి ఆర్డరిచ్చి డబ్బులు బయటకి తీసాడు. ఆకలి వారి రుచిని ఏమార్చింది. కడుపు ఖాళీని భర్తీ చేసామనిపించి అక్కడినుండి కదిలారు.

మస్తాన్‌కున్న బడ్జట్లో స్టేషన్ దగ్గరిలోనే వున్న సందులో ఓ లోక్లాస్ లాడ్జ్ దొరికింది. దాంట్లోనే తల దాచుకోక తప్పదని మనసుకి సరిపెట్టుకుని బస చేసాడు కుటుంబంతో సహా.

❁ ❁ ❁

ఉదయం పది గంటలు. సిటీ రోడ్లన్నీ రద్దీగా వున్నాయి.

మస్తాన్, భార్యాపిల్లలతో సహా బస్టాప్‌కొచ్చీ చార్మినార్ బస్‌కోసం ఎదురు చూస్తున్నాడు. ఆడామగా తేడా లేకుండా ఫుట్‌బోర్డుమీద ప్రయాణం చేస్తూ వుండటం అతడికి వింతగా అనిపించింది. ఆ జనంలో బస్సెక్కడం తమవల్లకాదన్న నిశ్చయానికొచ్చేసాడు. ఏ బస్ చూసినా అదే తీరు. ఆటోలో వెళ్ళక తప్పేటట్టు లేదనుకుని జేబు తడుముకున్నాడు. చిన్న నిట్టూర్పు...

షేరాటోలకోసం చూసాడు. కానీ సిటిలో వాడి జాడ కనబడక పోయేసరికీ, మామూలాటో పిలిచాడు.

''చార్మినార్ కాడికి పోతవా...?'' అడిగాడు మస్తాన్.

''బైటో...'' అంటూ గిర్రున మీటర్ తిప్పాడు.

ఆటో ఎక్కారో లేదో రయ్యని ముందుకురికించాడు డ్రైవర్.

పెద్దపెద్ద ఆకాశ హర్మ్యాలూ... రంగురంగుల షోరూమ్స్లూ.. దారిపొడుగునా కళ్ళకింపుగా కనబడేసరికీ ఆశ్చర్యానందాలతో చూస్తున్నారు. యింతలో ఆటో స్లోఅయి క్రమేపీ ఆగిపోయింది. ఎదురుగా వాహనాల వరుస. ట్రాఫిక్ జామ్.. కిలోమీటర్ల పొడుగునా...!

ఆటో ఆగినా ఆగని మీటరు మస్తాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. యిటు వెహికల్స్ వదిలే పొగలు ప్రజల ప్రాణాలతో చాటుమాటుగా చెలగాటమాడుతున్నాయి. వాహనాలు కక్కే విషవాయువులతో అక్కడి వాతావరణం వేడెక్కిపోయింది. యింటలో ముంతాజ్ చేతిలో వున్న చంటోడు ఆ కాలుష్యానికి ఉక్కిరిబిక్కిరవడం గమనించి మస్తాన్ కలత చెందాడు. ముంతాజ్ కూడా కంగారుపడింది. బేగులోంచి పేపరు తీసి బిడ్డకి విసురుతూ కాస్త ఉపశమనం కలిగించ ప్రయత్నించింది. అయితే ఆ బిడ్డకది సరిపోలేనట్టుంది. ఒకటే గుక్క అందుకున్నాడు. మొదటిసారిగా హైద్రాబాద్ మీద విసుగొచ్చింది ముంతాజ్‌కి. యిదేం సిటీ బాబూ... అని మనసులో అనుకుంది. మస్తాన్ మొహంలోకూడా అదే అభిప్రాయం స్పష్టమౌతోంది. యింతలో ముందు వాహనాలు కాస్త కదిలేసరికి వారి ఆటోకూడా కదిలింది. కాస్త ప్రాణం లేచొచ్చినట్టైంది ముంతాజ్‌కి. యిదే పరిస్థితి దారిలో దాదాపు రెండుమూడు చోట్ల ఎదుర్కొన్నాక గానీ చార్మినార్ చేరుకోలేదు. ఆటోకి, డబ్బులిచ్చి కిందకి దిగిన వారికి అంతెత్తున్న అద్భుతమైన చార్మినార్ దర్శనమిచ్చింది. ఆ అందానికి వారు ముగ్ధులైయ్యారు.

చార్మినార్ చూసీ, అక్కడనుండి చూడీబజార్ వైపు కదిలారు మస్తాన్ కుటుంబం. ముంతాజ్ ఆ బజార్లో అడుగు పెడుతూనే అక్కడి షాపుల్లో లైట్ల వెలుగులకి ధగధగ మెరిసిపోతూ చూపర్లని యిట్టే ఆకర్షించేట



గాలిలోకి లేచి తూనాతునకలైన మానవ శరీరాలు చెల్లాచెదురుగా పడ్డంతో ఆ ప్రాంతం బీభత్సంతో నిండిపోయింది. క్షణాల్లో జరిగిపోయిన విధ్వంసం...! కొన్ని నిమిషాలవరకూ ఏం జరిగిందో ప్రాణాలతో మిగిలిన వారి మొద్దుబారిన మెదడ్లు గ్రహించలేక పోయాయి. కాసేపటికి అది బాంబు పేలిన ఫలితమని తెలుసుకొని హాహాకారాలు చేసారు!

ట్టున్న రంగురంగుల పొళ్ళగాజుల్ని తననితాను మైమరచి చూసింది. వెంటనే ఓ షాపులో అడుగుపెట్టి గాజుల్ని ఎంచుతూ బేరసారాలు మొదలుపెట్టింది. మస్తాన్ ఓపిగ్గా చూస్తున్నాడు. పిల్లలుకూడా కుతూహలంతో చూస్తున్నారు. ఆ బజార్లో గంటపైనే గడిపీ గానీ ముంతాజ్ కదల్లేదు. తరువాత బుర్కాలూ... పిల్లలకి చైనాబొమ్మలూ కొనుక్కొని బయటపడ్డారు. పనిలోపనిగా తనకి కావలసిన కుట్టుసామగ్రి కూడా కొనుగోలు చేసాడు మస్తాన్.

మక్కామసీదు, సాలార్‌జంగ్ మ్యూజియం అన్నీ తిరిగేసరికి సాయంత్రం అయిపోయింది. అన్నీ బాగానే వున్నా జనం రద్దీ వారిని యిబ్బంది పెట్టింది. ఆలీ లుంబినీ పార్కు చూసి తీరుదామని కూర్చున్నాడు. ముంతాజ్‌క్కూడా చూడాలనే వుంది. కాని మస్తాన్ కసురుకుంటాడని మౌనం వహించింది. అయితే కొడుకు కోరిక మస్తాన్ కాదనడని ఆమెకి బాగా తెలుసు.

యిహ ఆటోల్లో పోవడం తనవల్ల కాదనుకునీ మస్తాన్ చార్మినార్ బస్ టెర్మినల్ ఎక్కడో నలుగుర్నీ అడిగి మరీ పట్టుకున్నాడు. సికింద్రాబాద్ పోయే బస్సే లుంబినీ పార్కు మీదిగా పోతుందని తెలుసుకుని ఆ బస్సెక్కి కూర్చున్నారు. సీట్లు దొరకడంతో వాటిలో కూలబడి రిలీఫ్ ఫీలైయ్యారు. ఓ అర గంటకి గాని బస్సు కదల్లేదు. చివరికి కదిలిందే కానీ ఆ రద్దీనుండి ముక్కుతూ మూలుగుతూ నత్తనడకతో ముందుకి సాగింది. అసలే సాయంత్రం...! ఆఫీసులూ, స్కూల్స్ వదిలే సమయం...! వాహన రద్దీ...! షరామామూలు ట్రాఫిక్ జామ్...! ఎక్కడికక్కడే నిలిచిపోతూ బస్సు కదుల్తోంది. ఉదయంనాటి ఉత్సాహం మస్తాన్లో గానీ, ముంతాజ్లో గానీ లేదు. అయినా పిల్లలకోసం లేని ఓపిక తెచ్చుకున్నారు.

ఏడున్నర ప్రాంతంలో బస్సు లుంబినీపార్క్ స్టాప్‌కి చేరుకుంది. కౌంటర్ చేరి టికెట్లు కొనబోతుంటే-

''జల్దీ పొండ్రి... లేజర్ షో షురూ అవుతది...''అంటూ టిక్కెట్లు చేతిలో పెట్టాడు కౌంటర్‌లో వ్యక్తి.

పార్క్‌లోకి అడుగుపెడుతూనే పిల్లలు ఆనందంతో గెంతులేసారు. మస్తాన్, ముంతాజ్‌క్కూడా కొంచెం హుషారొచ్చింది. సీట్లు చూసుకుని ఓచోట అంతా చతికిలబడ్డారు.

లేజర్ షో మొదలైంది. ఆ ప్రాంతం చీకటిగా వుంది. మ్యూజిక్కి లయబద్ధంగా లేజర్ కిరణాలు నాట్యం చేస్తున్నాయి. పిల్లలతో సహా మస్తాన్, ముంతాజ్‌లు కూడా వింతగా ఆ కొత్త ప్రక్రియని ఆనందిస్తూ పూర్తిగా లీనమైపోయారు.

పది నిమిషాలు గడిచాయో లేదో...

పెద్ద విస్ఫోటం!!!

గాలిలోకి లేచి తూనాతునకలైన మానవ శరీరాలు చెల్లాచెదురుగా పడ్డంతో ఆ ప్రాంతం బీభత్సంతో నిండిపోయింది. క్షణాల్లో జరిగిపోయిన విధ్వంసం...! కొన్ని నిమిషాలవరకూ ఏం జరిగిందో ప్రాణాలతో మిగిలిన వారి మొద్దుబారిన మెదడ్లు గ్రహించలేక పోయాయి. కాసేపటికి అది బాంబు పేలిన ఫలితమని తెలుసుకొని హాహాకారాలు చేసారు! బ్రతికి బట్టకట్టిన జనం ఎవరికివారు తోచిన దిక్కువైపునకు ప్రాణాలరచేతిలో పెట్టుకుని పరుగులు తీసారు. నిమిషాల్లో ఈ వార్త దావానలంలా సిటీ అంతా వ్యాపించింది. మరి కొద్దిసేపటికే పోలీస్ వ్యాన్స్‌తోపాటూ టీ.వి ఛానళ్ళ వాహనాలూ, అంబులెన్సులూ లుంబినిపార్క్ చుట్టుముట్టాయి.

మస్తాన్ కుటుంబం కూర్చున్న ప్రదేశానికి రెండొందల మీటర్ల దూరంలో బాంబు పేలింది. కుటుంబం మొత్తం చెల్లాచెదురైంది. తల్లీపిల్లలూ ఒకవైపూ, మస్తాన్ మరోవైపుగా విడిపోయారు.

మస్తాన్‌కి ఏమీకాలేదు. భార్యాపిల్లలూ ఏమైపోయారో అన్న దుఃఖంతో గట్టిగా విలపించాడు. అసలు వాళ్ళు ప్రాణాలతో వున్నారో లేరో? చుట్టూ కలియచూసాడు.. ఎక్కడా వారి జాడలేదు. రోదనలతో, ఒంటి మీద గాయాలతో పరుగులుతీస్తున్న జనం. మరోవైపు పరుగులు తీస్తున్న పోలీసులు. విస్తృత తనిఖీ మొదలైంది. టీ.వీ రిపోర్టర్లు కెమేరాలతో అక్కడి భయంకరమైన వాతావరణాన్ని పోటీపడుతూ చిత్రీకరిస్తున్నారు. అనుమానమొచ్చిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు.

యిటు వేరేవైపు పిల్లలతో సహా విడిపోయిన ముంతాజ్ వంటినిండా గాయాలతో ఓ మూలకి విసిరేయబడింది. అంత కష్టంలో కూడా పొత్తిళ్ళలో చంటి బిడ్డని విడిచిపెట్టకుండా తన రెండు చేతులతో గుండెలకి హత్తుకుని బిడ్డని కాపాడటానికి శతవిధాల ప్రయత్నిస్తున్న ఆమె తల్లితనం...! ఆమె స్పృహ ఏ క్షణాన్నైనా కోల్పోయేటట్టుంది. యిద్దరి పిల్లలకోసం, తన భర్త కోసం ఆమె చెమర్చిన కళ్ళు తీక్షణంగా గాలిస్తున్నాయి.

(మిగతా 21వ పేజీలో)

(9వ పేజీ తరువాయి)

దూరంగా తలకి గాయంతో కనబడ్డ ఆలీ...! మరి కొద్దిదూరంలో ఏడుస్తూ గుల్షన్...! బ్రతికున్న పిల్లల్ని చూసుకుని అంత బాధలో కూడా ఆమె మొహంలో ఆనందం తొణికిసలాడింది. అయితే ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు.. కారణం భర్త జాడలేదు! వెతికింది. కానీ అతడు ఎక్కడా కనబడలేదు.. గుండెలు గుభేలుమన్నాయి. తన భర్త బ్రతికున్నాడా? అతడికేం కాలేదుగా...? తన బిడ్డల్ని కాపాడినట్టే అల్లా తప్పకుండా తన భర్తని కూడా కాపాడుంటాడు అని తనకి తాను నచ్చచెప్పుకుంది. కానీ మనసులో గుబులు...! ఇంతలో అంబులెన్సు బృందం హుటాహుటిన ఆ ప్రదేశానికి వచ్చి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాధితుల్ని స్ట్రెచ్చర్స్‌పై మోసుకుపోసాగారు. ముంతాజ్‌ని స్ట్రెచ్చర్ ఎక్కిస్తుంటే... 'మేరే...బేటే...' అంటూ తన బిడ్డలకోసం అరుస్తుండగా ఆమె తెలివి తప్పింది. వేరే స్ట్రెచ్చర్స్‌పై ఆలీ... గుల్షన్లను కూడా అంబులెన్సులో ఎక్కించబడ్డారు.

మస్తాన్ పిచ్చివాడిలా ఆ చీకటిలో భార్యా బిడ్డల కోసం వెతుకుతున్నాడు. అడ్డంగా పడున్న శవాల్ని తట్టుకుని పడుతూ లేస్తూ, 'ఆలీ... గుల్షన్... ముంతాజ్...' అంటూ పెద్దగా అరుస్తూ గమ్యం లేని బాటసారిలా అటుయిటూ తిరుగుతున్నాడు.

"ఏయ్...రోకో...!" అన్న మాటలు వినబడితే వెనుతిరిగి చూసాడు మస్తాన్.

ఎదురుగా పోలీసులు! చేతిలో బేటరీ లైట్‌తో మస్తాన్ని ఆపాదమస్తకం పరీక్షిస్తూ ఓ పోలీసు దూకుడుగా వచ్చి మస్తాన్ పెడ రెక్కలు విరిచి పట్టుకున్నాడు.

"సాబ్...క్యాకర్ రహాహై...? ఛోడియే...!" మస్తాన్ విడిపించుకునేందుకు గింజుకున్నాడు.

మస్తాన్ చేతిలోవున్న బేగు లాక్కున్నాడు మరో యువ ఎస్.ఐ.. తనిఖీ చేసాడు. మస్తాన్ చంటోడి బట్టలూ, పాలకోసం ప్లాస్టిక్ కవర్లో తీసుకొచ్చిన పాలగుండా కనబడ్డాయి. పోలీస్ భృకుటి ముడిపడింది. అనుమానం కలిగింది.

"సార్... సీ... దిస్...! యిట్ సీమ్స్ టు బి ఆర్డియక్స్..!" అంటూ క్లూ దొరికిందన్న ఉత్సాహంలో ఆఫీసర్‌కి ప్లాస్టిక్ బేగ్ చూపించాడు. ఆ పోలీస్ ఆఫీసర్ పూర్తిగా గమనించకుండానే-

నీ పేరేంది బే...? ఏడనుండొచ్చినావు? మీరెంత మంది?... ఏ ముఠారా నీది...? కరుకుగా అడిగాడు ఆఫీసర్.

"పేరు మస్తాన్ సార్... మాది సిరిపూర్ కాగజ్‌నగర్... ఫేమిలీతో సిటీ చూడొచ్చినా... నాకెవురూ ఎరికలేరు...!"

"చుప్... అందర్ కర్లో సాలా కో...!" పోలీసాఫీసర్ అన్నాడో లేదో మస్తాన్ వంటిమీద లాఠీలు నాట్యం చేయిస్తూ ఈడ్చుకుపోయారు మిగతా కానిస్టేబుల్సు.

మస్తాన్ ఎంత అరచి మొత్తుకున్నా అతని రోదన అక్కడి మృత్యుఘోషలో కలిసిపోయింది తప్పా ప్రయోజనం లేకపోయింది. భార్యాపిల్లలూ ఏమైపోయారో అన్న బాధకితోడు ఈ పోలీసుల బాధ అతడ్ని మరింత కృంగదీస్తోంది.

"సార్... ఆగుండ్రి సార్... నా బీబీ బచ్చే బ్రతికున్నరో... చచ్చిండ్రో జరా చూడనీ"అంటూ గోడు పెట్టుకున్నాడు. అదేం వినే స్థితిలో లేరు పోలీసులు.

మస్తాన్‌తోపాటూ మరో ఐదారుగుర్ని జీప్ ఎక్కించి కొందరు పోలీసులు అక్కడ్నించి కదిలారు.

యిటు కటకటాల వెనక మస్తాన్...! అటు కటిక నేలపైన గాంధీ హాస్పిటల్లో ముంతాజ్, పిల్లలూ...! చెల్లాచెదురైందా కుటుంబం.

అప్పుడే తెలివొచ్చిన ముంతాజ్ రోధిస్తోంది. భర్త ఏమయ్యాడో...? పిల్లలు ఎక్కడున్నారో...? దిక్కుతోచని స్థితి...! ఏడ్చిఏడ్చి కన్నీళ్ళు యింకిపోయాయి. చేతిలో చంటిబిడ్డ మాత్రం మిగిలాడు. మెదడు మొద్దుబారిపోయింది. సిటీ చూడాలన్న తన కోరిక యింత దారుణానికి దారితీస్తుందని తెలిస్తే. కల్లోకూడా ఈ భాగ్యనగరాన్ని చూడాలనే కోరిక కోరుండేది కాదు. ఎంతో అందమైనదని ఊహించుకున్న భాగ్యనగర్ మృత్యు పడగలో నిత్యం నిద్రిస్తోందని తెలుసుకోక కోరికోరి భర్తని వేధించి మరి మృత్యువాకిలిలో అడుగుపెట్టానని బాధపడింది. యిప్పుడామెకి తన ఊరూ... భర్తా, పిల్లలూ... స్వచ్ఛమైన ఆ హరిత ప్రదేశాలూ... అక్కడి నిష్కల్మషమైన ప్రజలు... సాఫీగా సాగిపోతున్న తమ జీవనం... పదే పదే గుర్తుకొచ్చాయి.



మస్తాన్ ఎంత అరచి మొత్తుకున్నా అతని రోదన అక్కడి మృత్యుఘోషలో కలిసిపోయింది తప్పా ప్రయోజనం లేకపోయింది. భార్యాపిల్లలూ ఏమైపోయారో అన్న బాధకితోడు ఈ పోలీసుల బాధ అతడ్ని మరింత కృంగదీస్తోంది.

యింతలో ఓ సిస్టర్ అటుగా వస్తే-

"సిస్టర్... నా బిడ్డలు యిద్దరు... పెద్దోడికి పదేళ్ళు... చిన్నోడికి ఏడేళ్ళు. పేర్లు ఆలీ, గుల్షన్... ఏడైనా జూసేవా?" ఎంతో ఆశతో అడిగింది.

"పక్క వార్డులో కొంత మంది పిల్లలకి ట్రీట్మెంట్ జరుగుతోంది... పోయి చూస్కో"అంటూ మారు మాటకి ఆస్కారం యివ్వకుండా వెళ్ళిపోయింది.

గుండెలు దడదడలాడుతుంటే, లేని సత్తువని కూడ కట్టుకుని చంటి బిడ్డతో సహా పక్క వార్డువైపు అడుగులు వడివడిగా వేసింది ముంతాజ్.

ఆ గదిలో సుమారు పాతికదాక పిల్లలు చికిత్సపొందుతున్నారు. వారిలో తన బిడ్డలకోసం ఆత్రుతగా వెతికింది ముంతాజ్.

ఓ చివర ఆలీ...! వేరేచోట గుల్షన్...! తెలివి లేని పరిస్థితిలో యిద్దరూ కనబడేసరికి ముంతాజ్ హృదయం ద్రవించిపోయింది. అయితే యిద్దరూ ప్రాణాలతో కనబడేసరికి, 'హే అల్లా... తురుఖ్ కో లాఖ్‌లాఖ్ షుక్రియా'అంటూ మనసులో దేవుడికి దండం పెట్టుకుంది.

అక్కడ కనబడ్డ డాక్టర్ని అడిగితే పిల్లలకి ఎటువంటి అపాయం లేదని చెప్పడంతో ఆమె మనసు కాస్త కుదుటపడింది. అయితే వెంటనే ఆమెకి తన భర్త గుర్తుకొచ్చాడు. ఎక్కడున్నాడో...? బాంబు దాడిలో గాయపడిన వారినందరినీ యిదే హాస్పిటల్‌కి తరలించారని తెలుసుకుంది. కానీ మస్తాన్ జాడలేదు. అంటే...? ఒకవేళ... ఆ విస్ఫోటంలో గాల్లోకి లేచి తునాతునకలైన శరీరాల్లో తన భర్త శరీరం ఎగిసి పడలేదు కదా...? ఆ ఊహనే ఆమె భరించలేక పోయింది. లేదు... అల్లా ఎప్పటికీ తనకన్యాయం చెయ్యడు. తనకితాను నచ్చచెప్పుకొనే ప్రయత్నం చేసింది. కానీ ఆమె మనసు పీకుతూనే వుంది.

యిక్కడ జైల్లో మస్తాన్ కూడా అదే ఊహల్లో వున్నాడు. అసలు ముంతాజ్... పిల్లలు, జీవంతో వున్నారో... జీవచ్ఛవాలైయ్యారో...?

"సార్... మస్తాన్ బేగులో దొరికింది ఉత్త పాలపొడే... ఈ సంఘటనతో అతడికేం సంబంధం లేనట్టుంది" అన్నాడు అప్పుడే వచ్చిన ఓ కానిస్టేబుల్.

"అలాగా...? అయితే అతడి వివరాలూ, అతనికి తెలిసిన వారి వివరాలూ పూర్తిగా నోట్ చేసుకుని వదిలిపెట్టండి" అన్నాడు పోలీస్ ఆఫీసర్.

యిది వీన్న మస్తాన్ మొహంలో ఆనందం తొంగిచూసింది. కటకటాల నుండీ బయటపడిన అతడు.

"సార్...బాంబు దాడిలో నా భార్యా, పిల్లలు ఫసాయించారు సార్... ఏడున్నరో తెల్వదు. మీకు పున్యముంటది... జర సెప్పండి సారూ..."

"గాయపడ్డోరితోబాటూ, పూర్తి బాడీతో వున్న శవాల్ని గాంధీ హాస్పిటల్కి తోలుకుపోయిన్రు... ఆడకి పోయి జూస్కో..." నిర్లక్ష్యంగా సమాధానమిచ్చి మస్తాన్ని బయటుగ్గెంటేసాడా ఆఫీసర్.

బయటపడ్డ మస్తాన్ జేబు చూస్కున్నాడు. అందులో డబ్బు భద్రంగానే వుంది. వెంటనే ఆటో పిల్చి గాంధీ హాస్పిటల్‌కి పొమ్మన్నాడు.

హాస్పిటల్ వద్ద చాలా గందరగోళంగా వుంది. బాధితుల బంధు జనాలతో అక్కడి వాతావర్ణం కిటకిటలాడుతోంది. సమయానికి సరైన వైద్య సదుపాయం అందలేదని ఆందోళన చేస్తూ డాక్టర్లతో వాదులాడుతున్న జనాలు... తమ వారు యికలేరని తెలుసుకుని పెద్దపెట్టున రోధిస్తూ మరి కొందరూ... మస్తాన్‌కి అక్కడ ప్రత్యక్ష నరకం కనబడింది. అందరినీ తోసుకుంటూ వార్డులవైపు కదిలాడు.

ఓ వార్డులో...

ముంతాజ్... ఆమె చేతిలో చంటోడు... పక్కనే ఆలీ... గుల్షన్...

వారిని చూసి మస్తాన్ మొహంలో కాంతిరేఖ ఒక్కసారిగా వెలిగింది. అప్పుడే భర్తని గమనించిన ముంతాజ్... ఆనందంతో పరుగున వచ్చి అతడ్ని చేరింది.

అంతా ఒక్కసారి ఆకాశంలోకి చూస్తూ అల్లాని ప్రార్థిస్తూ కృతజ్ఞతలు చెప్పుకున్నారు.

❖ ❖ ❖

ఉదయం ఎనిమిది యిరవై నిమిషాలు.

తెలంగాణ ఎక్స్‌ప్రెస్ సిరిపూర్ కాగజ్‌నగర్ వైపునకు దూసుకుపోయేందుకు సిద్ధమైంది.

భాగ్యనగరాన్ని ఎంత తొందరగా దాటేద్దామా అని వుంది మస్తాన్, ముంతాజ్‌లకి. వారి మదిలో యిప్పుడు ఏ భావాలూ లేవు. వారి కోరికల్లా సొంత గూటికి ఎంత తొందరగా చేరుదామా అన్నదే.

**చిరునామా:**
**కారంపూడి వెంకట రామదాస్**
**2-4-989/202, శ్రీసాయి రెసిడెన్సీ రోడ్ నెం.5, సమతాపురి కాలనీ, హైదరాబాద్- 500 035.**